# సామెతలు 9వ అధ్యాయము

జ్ఞానము నివాసమును కట్టుకొని దానికి ఏడు స్తంభములు  చెక్కుకొనినది
2 పశువులును  వధించి ద్రాక్షారసమును కలిపియున్నది.  భోజనపదార్థములను సిద్ధపరచియున్నది
3 తన పనిక త్తెలచేత జనులను పిలువనంపినది.  పట్టణమందలి మెట్టలమీద అది నిలిచి
4 –జ్ఞానము లేనివాడా, ఇక్కడికి రమ్మని ప్రకటించుచున్నది.   తెలివిలేనివారితో అది ఇట్లనుచున్నది
5 –వచ్చి నేను సిద్ధపరచిన ఆహారమును భుజించుడి  నేను కలిపిన ద్రాక్షారసమును పానము చేయుడి
6 ఇక జ్ఞానము లేనివారై యుండక బ్రదుకుడి.  తెలివి కలుగజేయు మార్గములో చక్కగా నడువుడి.
7 అపహాసకులకు బుద్ధిచెప్పువాడు తనకే నింద తెచ్చు కొనును.   భక్తిహీనులను గద్దించువానికి అపమానమే కలుగును.

8 అపహాసకుని గద్దింపకుము గద్దించినయెడల వాడు  నిన్ను ద్వేషించును.   జ్ఞానముగలవానిని  గద్దింపగా వాడు నిన్ను ప్రేమించును.

9 జ్ఞానముగలవానికి ఉపదేశము చేయగా వాడు మరింత   జ్ఞానము నొందును.   నీతిగలవానికి బోధచేయగా వాడు జ్ఞానాభివృద్ధి  నొందును.

10 యెహోవాయందు  భయభక్తులు గలిగియుండుటయే  జ్ఞానమునకు మూలము.    పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము.

11 నావలన నీకు దీర్ఘాయువు కలుగును  నీవు జీవించు సంవత్సరములు అధికములగును.
12 నీవు జ్ఞానివైనయెడల నీ జ్ఞానము నీకే లాభకరమగును.   నీవు అపహసించినయెడల దానిని  నీవే భరింపవలెను.

13 బుద్ధిహీనత అనునది బొబ్బలు పెట్టునది.   అది కాముకురాలు దాని కేమియు తెలివిలేదు.
14 అది తన ఇంటివాకిట కూర్చుండును.  ఊరి  రాజవీధులలో  పీఠము మీద కూర్చుండును.
15 ఆ దారిని  పోవువారిని చూచి  తమ త్రోవను చక్కగా వెళ్లువారిని చూచి
16 –జ్ఞానము లేనివాడా, ఇక్కడికి రమ్మని వారిని  పిలుచును.
17 అది తెలివి లేనివాడొకడు  వచ్చుట చూచి–దొంగిలించిన నీళ్లు తీపి చాటున తినిన భోజనము రుచి అని చెప్పును.

18 అయితే అచ్చట ప్రేతలున్నారనియు  దాని ఇంటికి వెళ్లువారు పాతాళకూపములో ఉన్నారనియు వారికి  ఎంతమాత్రము తెలియలేదు.

# Proverbs 9

1Wisdom hath builded her house, she hath hewn out her seven pillars:

2She hath killed her beasts; she hath mingled her wine; she hath also furnished her table.

3She hath sent forth her maidens: she crieth upon the highest places of the city,

4Whoso is simple, let him turn in hither: as for him that wanteth understanding, she saith to him,

5Come, eat of my bread, and drink of the wine which I have mingled.

6Forsake the foolish, and live; and go in the way of understanding.

7He that reproveth a scorner getteth to himself shame: and he that rebuketh a wicked man getteth
himself a blot.

8Reprove not a scorner, lest he hate thee: rebuke a wise man, and he will love thee.

9Give instruction to a wise man, and he will be yet wiser: teach a just man, and he will increase in
learning.

10The fear of the LORD is the beginning of wisdom: and the knowledge of the holy is understanding.

11For by me thy days shall be multiplied, and the years of thy life shall be increased.

12If thou be wise, thou shalt be wise for thyself: but if thou scornest, thou alone shalt bear it.

13A foolish woman is clamorous: she is simple, and knoweth nothing.

14For she sitteth at the door of her house, on a seat in the high places of the city,

15To call passengers who go right on their ways:

16Whoso is simple, let him turn in hither: and as for him that wanteth understanding, she saith to him,

17Stolen waters are sweet, and bread eaten in secret is pleasant.

18But he knoweth not that the dead are there; and that her guests are in the depths of hell.